


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 156 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 27 అక్టోబర్ 2024 | వెల : 4/-




### మహారాష్ట్ర ఎన్నికలల్లో బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు

- మోదీ, షాతో సహా 40 మందిని ప్రకటించిన బీజేపీ
- మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.
- నవంబర్ 20న ఎన్నికలు.. 23న ఫలితాలు వెల్లడి
- ఎన్డీఏ, ఇండియా కూటములు ఈ ఎన్నికలు అతి పెద్ద సవాల్

## స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం



- స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకొచ్చిన మేగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
- యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయింపు
- ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం
- యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్న మేఘా కంపెనీ

హైదరాబాద్

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మేగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ - మిగతా3లో



## తాగు నీటి సరఫరాలో సమస్యను రానీయకూడదు

- శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలి
- రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిలువలు ఉన్నాయి
- వాటిని సద్వినియోగం చేసుకోవాలి
- లోకల్ సోర్సు ల మీద దృష్టి పెట్టాలి
- ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎక్కడా తాగు నీటి సరఫరాలో సమస్య రానీయ కూడదు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలి. రిజర్వాయర్లలో - మిగతా3లో

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్
- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుంది
- "ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం
- గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్ తెలుగు వర్షన్‌లో ఉండాలని సూచించా
- రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





## అందరూ మస్క్ వైపు చూస్తున్నారు

- ఎలాన్ మస్క్‌పై ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రశంసలు
- ఎలాన్ మస్క్ కృషి వల్ల అంతరిక్ష రంగం అందర్నీ ఆకర్షిస్తోందన్న సోమనాథ్
- మస్క్ అద్భుతమైన పని చేస్తున్న గొప్ప వ్యక్తి అన్న ఇస్రో చైర్మన్
- మస్క్ నుంచి మనమంతా ప్రేరణ పొందామన్న సోమనాథ్



## ఆరు కేన్సర్ చికిత్సా కేంద్రాల ఏర్పాటు

- క్యాన్సర్‌పై అవగాహన లేమితో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు
- మంత్రి దామోదర రాజనర్సింహ
- నాన్ కమ్యునికేబుల్ డిసీజ్లు అన్నింటిలోకెల్లా కేన్సర్ అత్యంత ప్రమాదకరం
- ఇండియాలో ఏటా 14 నుంచి 15 లక్షల కేసులు నమోదవుతుంటే,
- తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు నమోదవుతున్నాయి.

హైదరాబాద్:

క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాణ నష్టాన్ని నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. నాన్ కమ్యునికబుల్ డిసీజ్‌లు అన్నింటిలోకెల్లా క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమన్నారు. క్రమశిక్షణ లేని జీవన విధానం సహా అనేక అంశాలుణాలు ఈ వ్యాధి ప్రబలడానికి కారణమవుతున్నాయని తెలిపారు. ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లుంబిని పార్క్ నుంచి ఎంఎన్ జే క్యాన్సర్ దవాఖాన వరకు నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపెయిన్ అండ్ వాక్‌ను మంత్రి దామోదర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. దేశంలో ఏటా 14 నుంచి 15 లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతుంటే.. తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు ఉంటున్నాయని చెప్పారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. మొత్తం వుమెన్ క్యాన్సర్ బర్డెన్‌లో 14 శాతం ఈ కేసులే ఉంటున్నాయన్నారు. దీనిపై అవగాహన కల్పించి, స్క్రీనింగ్ చేస్తే ప్రాథమిక దశలోనే రోగ నిర్ధారణ చేయొచ్చని వెల్లడించారు. తద్వారా కేన్సర్‌ను పూర్తిగా నయం అయ్యేలా చికిత్స అందించొచ్చని చెప్పారు. ప్రతి మహిళ - మిగతా3లో

## రైతు ఆగమైతుంటే ప్రభుత్వం పత్తాలేదు

- తెల్లబోతున్న తెల్లబంగారం..
- దళారుల చేతిలో చిత్తవుతున్న పత్తి రైతు: కేటీఆర్
- క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి, ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కాంగ్రెస్ సర్కారు కూర్చున్నది





### 'ఇండియా' కూటమి మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం

- పోటీలో లేని ఆప్... "ఆమ్ ఆద్మీ పార్టీ" కీలక నిర్ణయం
- ఆప్ కార్యకర్తలు ఉన్న చోట్ల, ఎలాంటి వివాదాలు లేనటువంటి ఎంవీఏ అభ్యర్థుల తరపున ప్రచారం
- కేజ్రీవాల్‌తో పాటు పలువురు ఆప్ సీనియర్ నేతలు కూడా మహా వికాస్ అఘాడి తరపున ప్రచారంలో పాల్గొంటారు

## అవినీతిపై చేసిన వారిపై చర్యలు

- మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్
- వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువే
- విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి
- విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదు
- కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదు



ఢిల్లీ

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లు కాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. కాళేశ్వరం మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. అంత వ్యయం పెట్టి కట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. చాలా తక్కువధరకే విద్యుత్ - మిగతా3లో

## రైలు ప్రమాదానికి దారి తీసేలా మరో కుట్ర..

# ట్రాక్‌పై ఆరు కిలోల బరువున్న చెక్క దిమ్మె

దేశంలో రైలు ప్రమాదాలకు దారి తీసేలా కుట్రపూరిత ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచూతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఇలాంటివి అనేక ఘటనలు వెలుగుచూశాయి. తాజాగా మరో కుట్ర బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మలిహాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌పై దుండగులు చెక్క దిమ్మెను ఉంచారు. అక్టోబర్ 24న ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో 14236 నంబర్ గల బరేలీ – వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు పైలట్ ట్రాక్‌పై ఉన్న 6 కిలోల కంటే ఎక్కువ బరువున్న రెండు అడుగుల పొడవైన చెక్క దిమ్మెను గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేక్‌లు వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో దాదాపు రెండు గంటల పాటు ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రంగంలోకి దిగిన అధికారులు ట్రాక్‌పై ఉన్న వాటిని తొలగించారు. ఆ తర్వాత భద్రతా తనిఖీల అనంతరం రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనపై రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఇటీవలే దేశవ్యాప్తంగా రైళ్లను పట్టాలు తప్పించేందుకే అనేక కుట్రలు జరిగిన విషయం తెలిసిందే. రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించారు. వీటిలో ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు, ఇసుక దిబ్బలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూడగా.. ఆ తర్వాత పంజాబ్, జార?ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్లు రైల్వే శాఖ అధికారులు వివరించారు. ఇక జూన్ 2023 నుంచి ఇప్పటి వరకూ ఈ తరహా ఘటనలు 24 జరిగినట్లు తెలిపారు.



# రూ. 664 కోట్లకు పెరిగిన సత్య నాదెళ్ల శాలరీ

**న్యూఢిల్లీ :** సత్యనాదెళ్ల.. ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈవో. దాదాపు ఐదేళ్లుగా ఆయన ఈ హోదాలో కొనసాగుతున్నారు. కంపెనీ సీఈవో కావడానికి ఎంత శ్రమించారో.. సీఈవోగా ఇప్పుడు కంపెనీ వృద్ధికి అంతకన్నా రెంట్టింపుస్థాయిలో పనిచేస్తున్నారు. అయితే ఇటీవల తెచ్చిన చాట్‌జీపీటీతో కాస్త ఇబ్బంది పడినా.. బోర్డు సత్యనాదెళ్లపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసింది. దీంతో ప్రస్తుతం సీఈవోగా ఆయనే కొనసాగుతున్నారు. తాజాగా సత్యనాదెళ్ల జీతం పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. అంటే మన భారతీయ కరెన్సీలో రూ.664 కోట్లు అన్నమాట ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో సత్యనాదెళ్ల వేతనం 48.5 మిలియన్ డాలర్లు. భారత కరెన్సీలో రూ.407 కోట్లు. ఈ ఏడాది సత్య నాదెళ్ల వేతనం 63 శాతం పెరిగింది. దీతో ఆయన 79.1 మిలియన్ డాలర్లు.. భారత కరెన్సీలో రూ.667 కోట్లు అందుకోనున్నారు. గత జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ గణనీయమైన వృద్ధి సాధించింది. దీంతో కంపెనీ షేర్లు 31. 2 శాతం లాభపడ్డాయి. అలాగే మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 ట్రియల్ డాలర్లు దాటింది. దీంతో సత్య నాదెళ్ల స్టాక్ అవార్డులు 38 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. కృత్రిమే మేధ(ఏఐ) రేసులో రాణించేందుకు కంపునీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే చాట్ జీపీటీ మాతృ సంస్థ అయిన ఓపెన్ ఏఐలో పెట్టుబడులు పెట్టింది.ఇదిలా ఉంటే.. మైక్రోసాఫ్ట్‌కు అందించిన సేవలకు సత్య నాదెళ్లకు 5.2 మిలియన్ డాలర్లు (రూ.43 కోట్లు) నగదు ప్రోత్సాహకం కూడా అందనుంది. ఈమేరు కంపెనీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్లకంఏ ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది.ఇక సీఈవోల వేతనాల విషయానికి వస్తే యాపిల్ సీఈవో టిమ్ కుక్ 2023లో 63.2 మిలియన్ డారల్లు(రూ.532 కోట్లు) జీతం పొందారు. చిప్ తయారీ కంపెనీ ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ 2024లో 34.2 మిలియన్ డాలర్లు(రూ.282 కోట్లు) వేతనంగా అందుకుంటున్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల 79.1 మిలియన్ డాలర్లు(రూ.667 కోట్లు) వేతనంగా అందుకోబో తున్నారు. టెక్ కంపెనీల్లో సత్య నాదెళ్లదే అధిక వేతనం.



## మహారాష్ట్ర ఎన్నికలల్లో బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు



త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్లను బీజేపీ ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా మొత్తం 40 మంది పేర్లను ప్రకటించింది. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 9 కోట్ల 63 లక్షల మంది ఓటర్లు ఉండగా.. లక్షా 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈసీ ఇప్పటికే ప్రకటించింది. ఇక నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ ఇది. మహారాష్ట్రలో ఈసారి నేరుగా అధికారాన్ని దక్కించుకొని ప్రజా మద్దతు తమకే ఉందని నిరూపించుకునేందుకు బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయుతి ప్రయత్నం చేస్తోంది. మరోవైపు పార్టీల్లో చీలకలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందాలని కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ పట్టుదలగా ఉంది. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

## అందరూ మస్క్ వైపు చూస్తున్నారు



టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్, అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్‌ఎక్స్‌పై ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథన్ ప్రశంసలు కురిపించారు. ఐఐటీ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సోమనాథ్ మాట్లాడుతూ... ఎలాన్ మస్క్ చేస్తున్న కృషి వల్లే అంతరిక్ష రంగం ఇప్పుడు అందర్నీ ఆకర్షిస్తోందన్నారు. ఎలాన్ మస్క్ అద్భుతమైన పని చేస్తున్న గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. అంతరిక్ష పరిశోధన కోసం ఎలాన్ మస్క్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. స్పేస్ ఎక్స్ ఇటీవల చాప్‌స్టిక్స్ తరహాలోని మెకానికల్ ఆర్మ్స్‌తో స్టార్‌షిప్ రాకెట్ బూస్టర్‌ను ఒడిసి పట్టుకోగలిగిందన్నారు. ఇస్రో ఎప్పుడు అలా చేస్తుందని అందరూ అడుగుతున్నార న్నారు. ఇప్పుడు అందరూ మస్క్ వైపు చూస్తున్నారని, అయితే అతనిని మించి విభిన్న ఆలోచనలతో ముందుకు రావడం ఎలా అని ప్రతి ఒక్కరూ ఆలోచిస్తున్నట్లు చెప్పారు. మస్క్ పనితీరు నుంచి మనమంతా ప్రేరణ పొందామని, అందుకే అంతరిక్షం ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోందన్నారు.

## 'ఇండియా' కూటమి మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం




**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ "ఆమ్ ఆద్మీ పార్టీ" కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో 'ఇండియా కూటమి' అభ్యర్థుల తరఫున ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ కార్యకర్తలు ఉన్న చోట్ల, ఎలాంటి వివాదాలు లేనటువంటి ఎంవీఏ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర ఎన్నికలకు 'ఆప్' దూరంగా ఉండగా, మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొంటారని పేర్కొన్నాయి. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, మహారాష్ట్రలో ప్రచారానికి రావాల్సిందిగా శివసేన–యూబీటీ, ఎన్‌సీపీ–ఎస్‌పీ నేతలు అరవింద్ కేజ్రీవాల్‌ను ఇటీవల కోరారు. ఇందుకు సానుకూలంగా కేజ్రీవాల్ స్పందించారు. ఆప్ కార్యకర్తలు ఉన్న ప్రాంతాల్లోనూ, వివాద రహిత అభ్యర్థులు ఉన్న చోట్ల ప్రచారానికి ఆయన అంగీకరించారు. కేజ్రీవాల్‌తో పాటు పలువురు ఆప్ సీనియర్ నేతలు కూడా మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో పాల్గొంటారు. 288 మంది సభ్యుల జారా?ండ్ అసెంబ్లీకి ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.


కాగా, అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న జారా?ండ్‌లోనూ కేజ్రీవాల్ ప్రచారం సాగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇండియా కూటమికి మరింత బలం చేకూర్చే అర్బన్ సీట్లలో అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. జారా?ండ్‌లో బీజేపీ కూటమి, జేఎంఎం కూటమి మధ్య పోటీ ఉంది. బీజేపీలో జారా?ండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏఐఎస్‌యూ), జనతాదళ్ (యూనైటెడ్), లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్‌జేపీ) భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. మరోవైపు జారా?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ భాగస్వాములుగా ఉన్నాయి. నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో రెండు విడతలుగా జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ రెండో జాబితా



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా ప్రకటించింది. మరో 23 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాత రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య వివాదంగా మారిన నాగ్‌పూర్ సౌత్ సీటు కాంగ్రెస్‌కు దక్కింది. ఈ నియోజకవర్గం నుంచి గిరీష్ కృష్ణరావు పాండవ్ బరిలోకి దిగనున్నారు. కాగా, తొలి జాబితాలో 48 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. వీరిలో 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు. తాజాగా 23 మందితో రెండో జాబితా రిలీజ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 71 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం సాయంత్రంలోగా భాగస్వామ్య పక్షాల మధ్య తుది సీట్ల పంపకం ఖరారవుతుందని పేర్కొంది. కాగా, మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది.

## ఆర్మీ వాహనం బోల్తాపడి సైనికుడి మృతి, మరో తొమ్మిది మందికి గాయాలు



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుల్గావ్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. సైనికులతో ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం ప్రమాదవశాత్తూ రోడ్డుపై జారి, ఆ వెంటనే బోల్తాపడటంతో ఒక సైనికుడు మృతి చెందాడు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. చినార్ కార్ప్స్ అధికారి ఒకరు ఈ ఘటనను వివరిస్తూ, శుక్రవారం రాత్రి ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా వెళ్లున్న ఆర్మీ వ్యాను కుల్గాంలోని డీహెచ్ పోర ప్రాంతంలో రోడ్డుపై జారడంతో బోల్తా పడిందన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో ఒక జవాను మృతిచెందగా, పలువురు గాయప డ్డారని, సకాలంలో మెడికల్ ఎయిడ్ అందించడంతో వారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.

## జేఈఈలో ఫెయిల్.. బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న బాలిక..

దేశ రాజధాని ఢిల్లీ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. టాప్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికై నిర్వహించే జాతీయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన కారణంగా ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఢిల్లీలోని జామియా నగర్‌లో నివాసం ఉండే 17 ఏళ్ల బాలిక జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) పరీక్షలు రాసింది. అయితే, అందులో ఉత్తీర్ణత సాధించలేకపో యింది. దీంతో మనస్తాపం చెందిన బాలిక తాను ఉంటున్న బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు ముందు జేఈఈలో ఉత్తీర్ణత సాధించలేకపో యినందుకు తల్లిదండ్రులను క్షమాపణలు కోరుతూ సూసైడ్ నోట్ రాసి పెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు బాలిక బిల్డింగ్‌పై నుంచి దూకి కిందపడుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


# మహా డిప్యూటీ సీఎం కంటే ఆయన భార్యే ధనవంతురాలు!

**నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఫడ్నవీస్**
**2019తో పోలిస్తే భారీగా పెరిగిన ఫడ్నవీస్ దంపతుల ఆస్తులు**
**అమృత పేరు మీద రూ.2.33 కోట్ల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్**
**సొంత కారు లేదని అఫిడవిట్‌లో తెలిపిన ఫడ్నవీస్**



మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఫడ్నవీస్ శుక్రవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అఫిడవిట్ ప్రకారం ఫడ్నవీస్ కంటే ఆయన భార్య అమృతకు ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. 2019తో పోలిస్తే 2024 నాటికి ఫడ్నవీస్ ఆస్తులు భారీగా పెరిగాయి. 2014–15 ఆర్థిక సంవత్సరంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.1.24 లక్షలు కాగా, ఆయన భార్య ఆదాయం రూ.18.27 లక్షలుగా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.38.73 లక్షలు కాగా, భార్య ఆదాయం రూ.79.30 లక్షలకు పెరిగింది. 2019–20 నుంచి 2023–24 కాలంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.1.66 కోట్లు కాగా, ఇదే కాలంలో ఆయన భార్య ఆదాయం రూ.5.05 కోట్లుగా ప్రకటించారు. తనకు రూ.62 లక్షల రుణాలు, తనపై నాలుగు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఫడ్నవీస్ పేర్కొన్నారు. అఫిడవిట్ ప్రకారం ఫడ్నవీస్ కంటే ఆయన భార్య అమృత ఆస్తులు ఎక్కువగా ఉన్నాయి. గత ఐదేళ్ల కాలంలో వీరి ఆదాయం రూ.4.57 కోట్లు పెరిగింది. తమకు రూ.13.27 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ల్యాండ్, 1.35 కిలోల బంగారం ఉందని తెలిపారు. తమకు సొంత కారు లేదని పేర్కొన్నారు. 2019 అఫిడవిట్ ప్రకారం అమృతకు రూ.2.33 కోట్ల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. 2024 నాటికి షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.5.62 కోట్లకు పెరిగింది. 2019లో ఫడ్నవీస్ రూ.45.94 లక్షలు, అమృత రూ.3.39 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నారు. అయితే వీరి చరాస్తులు 2024 నాటికి రూ.7.52 కోట్లకు పెరిగాయి. 2019లో ఫడ్నవీస్ పేరిట రూ.3.78 కోట్లు, అమృత పేరిట రూ.99.39 లక్షల చరాస్తులు ఉండగా, 2024 నాటికి ఇరువురి చరాస్తుల విలువ రూ.5.63 కోట్లకు పెరిగింది.

## యమునా నదిలో స్నానం చేసి ఆసుపత్రి పాలైన బీజేపీ చీఫ్



న్యూఢిల్లీ: యమునా నది జలాలు దుర్గంధంగా మారాయని, జలాల ప్రక్షాళనలో కేజ్రీవాల్ సర్కార్ అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ రెండ్రోజుల క్రితం ఆ నదిలో స్నానం చేసిన బీజేపీ చీఫ్ వీరేంద్ సచ్‌దేవా శనివారంనాడు ఆసుపత్రి పాలయ్యారు. చర్మంపై పొక్కులు రావడంతో ఆయన ఆసుపత్రిలో చేరినట్టు పార్టీ సోషల్ మీడియా పోస్ట్‌లో బీజేపీ తెలిపింది. యమునా నదీ జలాల్లో స్నానం చేసిన తర్వాత వీరేంద్ర సచ్‌దేవకు స్వల్పంగా శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తాయని, చర్మంపై పొక్కులు వచ్చాయని ఢిల్లీ బీజేపీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో ఆయన చేరారని, వైద్య పరీక్షల అనంతరం మూడు రోజుల పాటు మందులు తీసుకోవాలని వైద్యులు సూచించారని పేర్కొంది. 2025 కల్లా యమూనా జలాలను ప్రక్షాళన చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని కేజ్రీవాల్ ప్రభుత్వం నిలుపుకోలేదని, ఆ పర్యవసానాలు ఇప్పుడు చవిచూస్తున్నామని ఆరోపించింది. యమునా నదీ జలాల క్లీనింగ్ విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వం మోసం చేసిందని, అవినీతికి పాల్పడిందని వీరేంద్ర సచ్‌దేవ గత గురువారం ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఐటీఓ సమీపంలోని గంగా ఘాటా వద్ద స్నానం చేశారు. యమునా నది పరిస్థితిపై పర్యవేక్షణ జరపాలని ముఖ్యమంత్రి అతిషి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఆయన సవాలు విసిరారు. 2025 ఫిబ్రవరిలో తాము అధికారంలోకి రాగానే యమునా క్లీనింగ్ అథారిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాగా, ఢిల్లీలో వాయి కాలుష్యంపై బీజేపీ చేస్తున్న డ్రామాలను అంతా గమనిస్తున్నారని ఆప్ నేత, పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ కౌంటర్ ఇచ్చారు.

# అవినీతిపై చేసిన వారిపై చర్యలు

-మొదటిపేజీ తరువాయి

దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. "సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాం. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయి. అనుమతులు ఉన్నవాటిని వదిలేయాలి. మూసీలో మాత్రం స్వచ్ఛందంగానే కొందరు ముందుకు వచ్చారు. వారికి ఉపాధి కల్పన, మిగతా అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో



ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదు. 9 నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటి. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. ఫిరాయింపులపై కోర్టుదే తుది నిర్ణయం. చేరికల విషయంలో జీవన్ రెడ్డికి వివరించిన తర్వాతే చేర్చుకున్నాం. జీవన్ రెడ్డికి మేము, పార్టీ అండగా ఉంటుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని అనుకున్నప్పుడు స్థానికంగా కొన్ని ఇబ్బందులు తప్పవు, వాటిని సర్దుబాటు చేసుకోని ముందుకు వెళ్తాం. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. పార్టీ మెన్ అనే నాకు అందరూ మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానకర్తగా గాంధీ భవన్ ఉంటుంది. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తాం. డబ్బుల వెసులుబాటు లేకపోవడంతోనే కొంత ఆలస్యం జరుగుతుంది. పట్టురానిదే పథకాలు అమలు చేస్తున్నమా. మంత్రులకు స్వేచ్ఛ ఉంది" అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. "చేరికలు ఆగలేదు. రాష్ట్ర ఆదాయం తగ్గలేదు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు ఉంది. కొత్త పాత కలయికతో పార్టీలో కొత్త ఇబ్బందులు వచ్చాయి, వాటిని సర్దుబాటు చేస్తున్నాం. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం, సీఎం చేతుల్లో ఉంది. టెక్నీకల్ ఇష్యూస్ ఉన్నాయి, అందుకే చేరినట్లు అధికారికంగా ప్రకటించడం లేదు. పొంగులేటి పొలిటికల్ బాంబ్‌లపై నేను ఎదురుచూస్తున్నా. కొండాసురేఖ వ్యక్తుల పేర్లు తీసుకోని మాట్లాడి ఉండకూడదు, సబబు కాదు. ఎప్పటిదో పాత ఆడియా క్లిప్ లీక్ చేశారు. ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంలో ఆమె అలా మాట్లాడారు" అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో డీసీపీతో బెటాలియన్ పోలీసు కుటుంబ సభ్యుల వాగ్వాదం

**హైదరాబాద్:** ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నిన్నటివరకు బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు రాస్తారోకోలు, ధర్నాలు చేయగా నేడు ఏకంగా కానిస్టేబుళ్లు నిరసనబాటపట్టారు. రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లలో కానిస్టేబుళ్లు ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో పోలీసు కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల రాస్తారోకో ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్రమంతా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ ఇబ్రహీంపట్నంలోని నాగార్జున సాగర్ హైవేపై కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. హోమ్ శాఖ సీఎం రేవంత్ చేతుల్లోనే ఉందని, తమ బ్రతుకులు కూడా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉన్నాయంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో పోలీసులు వారిని అక్కడిని తరలించేందుకు యత్నించగా తోపులాట చోటుచేసుకున్నది. ఈ క్రమంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ధర్నా ఒక్కసారిగా ఉధృతంగా మారింది. దీంతో ధర్నా కాస్తా పోలీస్ వర్సెస్ పోలీస్‌గా మారింది. అయితే వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.



ఒకే పోలీస్ విధానం అమలయ్యే వరకు ఫ్యామిలీ వెల్ఫేర్ కల్పించాలన్నారు. బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను మార్చాలని స్పష్టం చేశారు. ఒకే చోట ఐదేండ్లు పోస్టింగ్ ఇచ్చి, కుటుంబాలకు కూడా సౌకర్యాలు కల్పించాలన్నారు. బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుంచి విముక్తి కల్పించాలన్నారు. హోం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, విధి విధానాలు, జీవనశైలి ఒకే విధంగా ఉండాలని డిమాంచ్ చేశారు.

# 'పాలు తాగే పిల్లాడున్నాడు.. వదిలేయండి ప్లీజ్'.. బెటాలియన్ పోలీసుల నిరసనల్లో తల్లి ఆవేదన

హైదరాబాద్: డిమాండ్ల సాధనే ధ్యేయంగా తెలంగాణ బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబాలు చేపట్టిన నిరసనలు హైదరాబాద్‌లో శనివారం కూడా కొనసాగాయి. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారడంతో బెటాలియన్ పోలీసుల కుటుంబీకులను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాలకు తరలిస్తున్నారు. ఈక్రమంలోనే ఓ మహిళను అదుపులోకి తీసుకొని వ్యాన్ ఎక్కించారు. దీంతో ఆమె 'నాకు పాలు తాగే చిన్న బాబు ఉన్నాడు.. వదిలేయండి ప్లీజ్' అని వేడుకున్నారు. అక్కడున్న మీడియా సిబ్బంది కూడా ఆమెను వదిలేయాలని కోరారు. అయినా పోలీసులు వినకుండా ఆమెను వ్యాన్లో తీసుకెళ్లారు. ఈ వీడియో వైరల్ అవుతోంది.

**డిమాండ్లివే..**

ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో జిల్లాల్లో పోలీస్ బెటాలియన్ భార్యలు ఆందోళనకు దిగారు. అనంతరం వారు సచివాలయ ముట్టడి ప్రయత్నించడం అరెస్టులకి దారితీసింది. ఒకే పోలీస్ విధానాన్ని అమలుచేసి తమ భర్తలకు ఒకే దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని వారి భార్యలు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ అమలయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 పోస్టింగ్లు ఇవ్వాలని నినాదాలు చేశారు.

ఒకే నోటిఫికేషన్, పరీక్ష ఉన్నప్పుడు అందరికి ఉద్యోగం కూడా ఒకేలా ఉండాలని, కానీ తమ భర్తలను కుటుంబాలకు దూరంగా ఎందుకుంచుతున్నారని ప్రశ్నించారు. "సమయం సందర్భం ఉండదు. ఎప్పుడంటే అంటే అప్పుడు పిలుస్తారు. సమయం లేకుండా వెళ్లిపోతారు. డ్యూటీ ఎంత ముఖ్యమో మమ్మల్ని కూడా అంతే చూసుకోవాలి కదా. మా అబ్బాయికి జర్వం వచ్చినా రెండు నెలల వరకు ఇంటికి రాలేదు. ఇలాగైతే కుటుంబంతో కలిసి ఉండేది ఎప్పుడు. గడ్డి తీయిస్తారు, మట్టి, ఇటుకలు మోపిస్తారు ఇవన్నీ చేయడానికి మా భర్తలు పోలీసులా లేక కూలీలా" అని ఓ పోలీస్ బెటాలియన్ భార్య



ఆవేదన వ్యక్తం చేసింది. పెద్ద సంఖ్యలో వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి ఠాణాలకు తరలించారు.

**దిగొచ్చిన సర్కార్..**

బెటాలియన్ కానిస్టేబుళ్ల సెలవుల రద్దు నిర్ణయాన్ని రాష్ట్ర పోలీస్ శాఖ తాత్కలికంగా వాయిదా వేసింది. వారి కుటుంబ సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వారి కుటుంబ సభ్యులతో చర్చించాలని నిర్ణయించింది.



## తాగు నీటి సరఫరాలో సమస్యను రానీయకూడదు

-మొదటిపేజీ తరువాయి



సరిపోయినంత నీటి నిలువలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లోకల్ సోర్సు ల మీద దృష్టి పెట్టాలి. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్ గా ప్రణాళికలు రూపొందించాలి. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీల్లు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారని అన్నారు. వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచు శుభ్ర పరచాలి. మిషన్ భాగీరథ పైప్ లైన్ల లీకేజీ ని అరికట్టాలి. తాగు నీటి సరఫరా పై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి. నేటి సరఫరా లో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్ ను రూపొందించుకోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ప్లాన్ వుండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీళ్లు రాక పోతే ఆల్టర్నేట్ సోర్సు సిద్ధం చేసుకోవాలి. మోటు పట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచుకోవాలి. గాలి తర్వాత మనిషికి అత్యంత ముఖ్యమైనది మంచినీరే. కోట్ల మంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయి. అందుకే అంతా బాధ్యతతో పనిచేయాలి . విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. గత సమ్మర్ లో నీటి ఎద్దడి వున్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించాం. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చాము. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు.

## స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

-మొదటిపేజీ తరువాయి

అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మేఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## రైతు ఆగమైతుంటే ప్రభుత్వం పత్తాలేదు




**హైదరాబాద్:** పత్తి కొనుగోళ్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెల్లబంగారం తెల్లబోతున్నదని, రైతు ఆగమైతుంటే ప్రభుత్వం పత్తాలేదని విమర్శించారు. బోనస్ దేవుడెరుగు, మద్దతు ధరకే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారుల చేతిలో పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ కొర్రీలు పెట్టి, సాకులు చూపెట్టి కొనుగోళ్లు నిలిపివేసిందన్నారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి, ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కాంగ్రెస్ సర్కారు కూర్చున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో అతిపెద్ద పంటైన పత్తి కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చొరవ లేదు, శ్రద్ధలేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధిలేదని విమర్శించారు. ఇప్పటికే దొడ్డు వడ్లకు బోనస్ ఎగ్గొట్టి దగా చేశారని, సన్నాలకు షరతులు పెట్టి కొర్రీలు వేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు పత్తి రైతును కూడా చిత్తు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్షక ద్రోహి కాంగ్రెస్ అని, రైతు డిక్లరేషన్ ఒక బోగస్ అని చెప్పారు..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. అర్హులందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను సచివాలయంలో పరిశీలించారు. యాప్‌లో చేయాల్సిన మార్పులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తరువాతి వారంలో యాప్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకురానున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్ తెలుగు వర్షన్‌లో ఉండాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు టెక్నాలజీని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలి. అర్హులైన వారందరికి ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం" అని మంత్రి తెలిపారు.

## ఆరు కేన్సర్ చికిత్సా కేంద్రాల ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

స్క్రీనింగ్ చేయించుకోవడానికి ముందుకు రావాలని, ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్, ట్రీట్‌మెంట్ అందిస్తోందన్నారు. ప్రతి గ్రామంలో మొబైల్ ల్యాబ్స్ ద్వారా ఉచితంగా స్క్రీనింగ్ చేయిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు క్యాన్సర్ రీజినల్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లో డాక్టర్లు, పూర్తి స్థాయిలో ఎక్విప్‌మెంట్ తీసుకొస్తామని, వీటికి ఎంఎన్‌జే హాస్పిటల్ హబ్‌గా ఉంటుందని చెప్పారు. క్యాన్సర్ చికిత్స ఒక్క రోజులోనో, ఒక్క వారంలోనో అయ్యేది కాదని, నెలలు, సంవత్సరాల తరబడి సాగుతుందని తెలిపారు. అందువల్ల పేషెంట్లకు మానసిక, శారీక, ఆర్థిక మద్దతు చాలా అవసరమని, దాని కోసమే పాలియేటివ్ రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.


# సంపాదకీయం

## స్వదేశీ ఉద్యమమా? మేక్ ఇన్ ఇండియానా?

ఆర్థిక అభివృద్ధిలో 10 సంవత్సరాల పాలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టే కాలానికీ, ఫలాలు అందుకునే కాలానికీ మధ్యగల కాలం. పదేళ్లు అంటే చాలా ఎక్కువే. ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకులు పదేళ్లుగా వారే అధికారంలో ఉండటం గమనార్హం. కానీ అభివృద్ధి మంత్రంగా స్వదేశీ ఉద్యమంగా చేపట్టిన మేకిన్ ఇండియా పథకం దేశంలో వివిధ రంగాల అభివృద్ధి స్థాయిని పెంచలేకపోయింది. ఈ పథకం పురోగమనానికి అనేక రంగాల అల్పాభివృద్ధి అవరోధాలే కారణమని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడం ఒకవైపు మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఉన్నాయి. దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడిదారులకు ముందుగా పెట్టుబడులు పెట్టలేరు. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటిష్ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు వ్యతిరేకంగా స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమం నేడు మన ప్రధానమంత్రి చేపట్టిన మేక్ ఇన్ ఇండియా రెండూ ఒక్కటేనా? గాంధీజీ ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలనా విధానా లు, చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. అటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య మార్గమే ఇప్పటి ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇది ఆయా దేశాల జాతీయ వాదానికి సంబంధించిన వాదన. దేశ జాతీయవాదం ప్రజల కోసం ఉండాలి గాని పెట్టుబడిదారుల లాభాల కోసం కాకూడదని గాంధీజీ అభిప్రాయ పడ్డారు. మనదేశంలో 1920 శతాబ్దంలో ఏర్పడిన జాతీయవాదం దేశ స్వాతంత్రం కోసం అన్ని కులాలను మతాలను కలుపుకొని వలస పాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించింది. మాకు బ్రిటిష్ ప్రజలతో ఎటువంటి వ్యతిరేకత లేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే వారి పెట్టుబడుల వలన మా దేశంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం పేదరికం ఏర్పడుతుందని మహాత్మా గాంధీ అన్నారు. ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవంతో పెట్టుబడుల్లో, ఉత్పత్తిలో పెరుగుతున్నాయి గానీ ఆదాయ అసమానతలు తగ్గలేదు. 1890లో గాంధీ లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీ చదివేటప్పుడు ఈ విషయాన్ని స్వయంగా గమనించి వివరించారు. వలస పాలకు లు మనదేశంలో వసూలు చేసిందల్లా సముద్రాల్ని దాటించి పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగేటట్టుగా చూసుకున్నారు. మనదేశంలో ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్లు చేస్తుందని గాంధీజీ అభిప్రా యం. ఈ క్రమంలోనే 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్షతో కూడిన జాతీయవాదాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో..? ప్రస్తుత పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా? పెట్టుబడిదారుల కోసమా? అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి. 2014 సెప్టెంబర్ 25న ప్రారంభించిన మేకిన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగతను పెంచాలని, అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని మన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలి రోజుల్లోనే కోరుకున్నారు. పది వసంతాలు పూర్తయినాయి. 2014 నుంచి 2023 వరకు ఎఫ్‌డీఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఆటో మొబైల్ రంగంలో పురోగతి ఫార్మాసూటికల్ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారడం ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు విద్యుత్, నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే సాగింది. దేశంలో పారిశ్రామిక రంగం తిరోగమనంలో పడింది అంటే డి ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందని చెప్పాలి. ఆనాడు గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టి దేశంలో స్వదేశీ పరమైన పారిశ్రామికీకరణ జరగాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశంలో ఉపాధిని పెంపొందించాలని కోరుకోవడం మన పాలకులు మరిచినట్టు ఉన్నారు. కానీ పెట్టుబడిదారుల కనుసన్నల్లో ఉన్న మేకిన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులపై ఆధారపడిన మేకిన్ ఇండియా పథకం తిరోగమనంలోకి పోయింది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల వాటా మన స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల లేకుండా పోయింది. దేశంలో పరిశ్రమలు నిర్వీర్యమై పారిశ్రామిక రంగం పతనమైంది. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను నిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండ్, పెట్టుబడులలో ఆర్థిక వ్యవస్థలో తగ్గిపోయి ప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024లో ఆకలి సూచికలో 127 దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేక ప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 2022లో ప్రచురించిన వరల్డ్ ఇన్ క్వాలిటీ రిపోర్ట్ ప్రకారం మన దేశంలో సంపన్నులు ఒక శాతం దగ్గర 40 శాతం పైగా సంపద ఉన్నది. బిలినియర్ల రాజ్యంగా భారత్ మారుతున్నదని ఈ నివేదిక తెలియజేస్తున్నది. మేక్ ఇన్ ఇండియా స్వదేశీ ఉత్పత్తుల ఉద్యమంగా ప్రారంభించి 10 సంవత్సరాలైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశ ప్రజలకు నిరాశ మిగిలింది..

# జగమెరిగిన దౌత్యవేత్త కె.ఆర్.నారాయణన్

పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్యవేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు. కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1920 అక్టోబర్ 27 - 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝువూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. నారాయణన్ వాస్తవానికి 4 ఫిబ్రవరి 1921 న జన్మించినట్లు చెపుతారు. అయితే ఆయన మేనమామ, పాఠశాలలో యాదృచ్ఛికంగా 27 అక్టోబర్ 1920ను నమోదు చేయించినట్లు చెపుతారు. అదే తేదీని నారాయణన్ తన పుట్టిన తేదీగా ఎంచుకుని, అధికారికంగా ఉండటానికి అనుమతించారు. అలా అధికారిక రికార్డుల ప్రకారం, తేదీ 27 అక్టోబర్ 1920 జన్మదినం అయింది. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936-37) పూర్తి చేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938-40) పూర్తి చేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944-45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు. పాత్రికేయులుగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమిం చారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి



1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పని చేసారు. థాయ్‌లాండ్ (1967-69), టర్కీ (1973-75), చైనా(1976-78) ల భారత అంబాసిడర్ గా ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970-72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా (1976) ఉన్నారు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు. ఈ అనుభవం తన ప్రజా జీవితానికి పునాదిగా ఆయన అభివర్ణించాడు. తరువాత పదవీ విరమణ నుండి తిరిగి వచ్చి ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో 1980 నుండి 84 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారత అంబాసిడర్ గా తన సేవలనందించారు. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాల లోనికి ప్రవేశించారు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్టపాళం నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. 1985 లో ప్లానింగ్, 1985-86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986-89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పదవులను స్వీకరించారు. 1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నుకో బడ్డారు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకులు, పూర్వపు భారత దేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించారు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా ఆయనను అభ్యర్థిగా ప్రకటించాయి.

తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. అలా ఆయన ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్ని కయ్యారు. రాష్ట్రపతి ఎన్నికలలో ఆయనకు 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చాయి. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అధ్యక్షుని ఎన్నిక ఇది. ఆయనకు టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఆ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింప బడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింప బడ్డారు. అధ్యక్షునిగా నారాయణన్ తన వివేచనా శక్తులను ఉపయోగించి ఆయన తీసుకున్న వివిధ నిర్ణయాలు, ఆలోచనను దేశానికి వివరించే ముఖ్యమైన ఆచరణను ప్రవేశపెట్టారు. ఇది అధ్యక్షుడి పనితీరులో పారదర్శకతకు దారి తీసింది. నారాయణన్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎవరికీ సభలో విశ్వాసం పొందవలసిన స్థితి లేదని వారితో సంప్రదింపుల ద్వారా నిర్ణయించు కున్న తరువాత లోక్ సభను రెండు సార్లు రద్దు చేయ బడింది. అధ్యక్షులుగా నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునః పరిశీలించమని రెండు సార్లు కోరారు. గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు ఆ విధంగా పునః పరిశీలను కోరారు. భారత రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తరువాత కె.ఆర్. నారాయణన్ తన భార్య ఉషతో పాటు తన శేష జీవితాన్ని సెంట్రల్ ఢిల్లీ బంగ్లా (34 పృధ్వీ రోడ్) లో గడిపారు. ముంబై (21 జనవరి 2004) లో వరల్డ్ సోషల్ ఫోరమ్ "ప్రత్యామ్నాయ ప్రపంచీ కరణ ఉద్యమానికి" తన మద్దతును అందించారు. ఆయన సిద్ధ, ఆయుర్వేదం కోసం నవజ్యోతిశ్రీ కరుణాకర గురు పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడానికి ఉఝువూరు నుండి పోథెన్‌కోడ్ లోని సంతిగిరి ఆశ్రమానికి వెళ్ళారు. కె.ఆర్.నారాయణన్ 2005 నవంబరు 9 న తన 85వ యేట న్యూఢిల్లీ లో మరణించారు. ఆయనకు హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం దహన కార్యక్రమాలను సైనిక లాంఛనాలతో చేసారు. ఇది రాజ్‌ఘాట్ కు సమీపంలోని "కర్మ భూమి" లో జరిగింది.

# భారత పదాతి దళం దేశానికి కవచం

భారత పదాతి దళం భారత సైన్యంలో అతిపెద్ద భాగం. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. పదాతి దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27న జరుపుకుంటారు. 1947లో కశ్మీర్‌ను పాకిస్తాన్ ఆక్రమించకుండా కాపాడిన రోజును గుర్తు చేసుకుంటారు. 1947లో పాకిస్తాన్ కశ్మీర్‌ను ఆక్రమించడానికి ప్రయత్నించింది. భారత సైన్యం దాడిని విఫలం చేసింది. భారత సైన్యం లో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందించిన సేవలు గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. భారత సైన్యంలో అతిపెద్ద దళం పదాతి దళం. భూమిపై యుద్ధాలు చేయడం వీరి ప్రధాన బాధ్యత. వీరు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తారు. పదాతిదళ దినోత్సవం ముఖ్య ఉద్దేశం దేశానికి సేవ చేస్తూ తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరులను గౌరవించి, హృదయపూర్వక నివాళి అర్పించడం. అంతేకాదు, భారత సైనికులు చేసిన త్యాగాలు, సేవల గురించి దేశ ప్రజలకు అవగాహన కల్పించడం. భారత్ పాక్ ల మధ్య జరిగిన నాలుగు యుద్ధాలలో ఇది మొదటిది కశ్మీర్ యుద్ధం. స్వాతంత్ర్యం పొందిన రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధ పరిణామాలు నేటికీ ఇరు దేశాల భౌగోళిక, రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. కశ్మీర్ విలీనం విషయంలో అప్పటి రాజు హరిసింగ్ తీసుకున్న నిర్ణయం పాక్‌కు షాకిచ్చింది. దీంతో కశ్మీర్‌ను ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్న పాక్‌కు.. భారత్ సైన్యం తగిన గుణపాఠం చెప్పిన తరిమి కొట్టింది. భారత సైన్యంలో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందజేస్తోన్న సేవలకు గుర్తుగా ఏటా అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని



నిర్వహించుకుంటాం. అక్టోబర్ 27 భారత సైన్యానికి చాలా ముఖ్యమైన రోజు. 1947లో ఇదే రోజున భారత సైనికులు.. పాకిస్థాన్ మద్దతుతో జమ్మూ కశ్మీర్‌ను ఆక్రమించేందుకు వచ్చిన మూకలను పొలిమేరల నుంచి తిప్పికొట్టి తోకముడిచేలా చేశారు. దేశ విభజన తర్వాత కశ్మీర్ సంస్థానం ఎటు వెళ్ళాలో తేల్చుకోలేని పరిస్థితిలో మిగిలింది. కశ్మీర్ తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టుకోవాలని బలంగా కోరుకున్నప్పటికీ.. నాటి రాజకీయ పరిణామాలు ఎటో ఒకవైపు విలీనం కావాల్సిన పరిస్థితిని కల్పించాయి. 1947 ఆగస్టులో విభజన కారణంగా సాగిన హింస నుంచి కశ్మీర్ కూడా తప్పించుకోలేక పోయింది. పాకిస్థాన్ గిరిజనులు కశ్మీర్‌లోని మొహురా విద్యుత్ కేంద్రంపై దాడి చేయాగా, హరిసింగ్ భారత ప్రభుత్వం సాయం కోరారు. వెంటనే స్పందించిన భారత ప్రభుత్వం రాజుకు అండగా సైన్యాన్ని పంపింది. పాకిస్తాన్ గిరిజనులుగా చెప్పుకునే కబాలీలను భారత సైన్యం తరిమికొట్టింది. ఆ తర్వాత కశ్మీర్‌ను భారత్‌లో కలుపుతున్నట్లు ఒప్పందంపై అక్టోబరు 26న మహారాజు హరిసింగ్ సంతకం చేశారు. భారత ప్రధాని నెహ్రూ ఆదేశాలతో సిక్ రెజిమెంట్ మొదటి బెటాలియన్.. అక్టోబరు 27న శ్రీనగర్ చేరుకుని పాక్ చొరబాటు దారులను తరిమి తరిమి కొట్టింది. పాక్ రేంజర్ల నుంచి కశ్మీర్‌ను కాపాడిన భారత సైన్యం.. ఈ క్రమంలో అనేక మంది సైనికులను కోల్పోయింది. పాకిస్తాన్ ఆక్రమణ దారులను అరికట్టడంలో లెఫ్టినెంట్ కల్నల్ దివాన్ రంజిత్ రాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ దురదృష్టవశాత్తు బారాముల్లా ప్రాంతంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆయన ధైర్యసాహసాలు, దేశం పట్ల ప్రేమకు గుర్తుగా మరణానంతరం మహావీర చక్ర అవార్డు వరించింది. పదాతి దళం యొక్క ముఖ్య విధులు:దేశ సరిహద్దుల రక్షణ: చైనా, పాకిస్తాన్ వంటి దేశాలతో ఉన్న సరిహద్దులను కాపాడటం, ఆపరేషన్లు: ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు, శాంతి స్థాపన ఆపరేషన్లు మొదలైనవి. దేశాంతర సహాయక చర్యలు: ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం. ప్రత్యేక దళాలు: పారా కమాండోలు, మౌంటెన్ స్ట్రైకర్స్ వంటి ప్రత్యేక దళాలు కూడా పదాతి దళంలోనే ఉంటాయి. పదాతి దళం యొక్క ప్రత్యేకతలు: విస్తృత శిక్షణ: పదాతి సైనికులు అన్ని రకాల పరిస్థితులలో యుద్ధం చేయడానికి శిక్షణ పొందుతారు. ఆధునిక ఆయుధాలు: వీరికి తుపాకులు, గ్రెనేడ్ లాంచర్లు, రాకెట్ లాంచర్లు వంటి ఆధునిక ఆయుధాలు అందుబాటులో ఉంటాయి. ధైర్యం మరియు నిబద్ధత: దేశం కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉండే ధైర్యం మరియు నిబద్ధత వీరి ప్రత్యేకత. నిర్ధారణ: భారత పదాతి దళం దేశం యొక్క గర్వం. వీరు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్నారు. వారికి మనం ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## పెండింగ్ డీఏలకు మోక్షమెప్పుడో..?

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ అన్నది ప్రభుత్వం ఎప్పుడు ఆర్భాటంగా ప్రకటించే కానుక కాదు. పెరిగిన ధరలకు అనుగుణంగా వాస్తవ వేతనాలు పడిపోకుండా ఇచ్చే పరిహారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ డీఏలను విడుదల చేస్తామనే హామీని పది నెలలు గడిచిన నూతన ప్రభుత్వం ఎందుకు నిలబెట్టుకోవడం లేదు? రైతన్నలకు, నిరుద్యోగులకు, మహిళా సంఘా లకు ప్రభుత్వ విద్యకు అండగా ఉంటున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల వివక్ష ఎందుకు చూపిస్తుంది. అంటూ సగటు ఉద్యోగి ఆవేదన చెందుతున్నాడు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏ ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఐదు డీఏలను పెండింగ్‌లో పెట్టడం పట్ల చిన్నాచితక ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీఏను ప్రభుత్వం ఏడాదిలో రెండుసార్లు ఇస్తుంది. ఒకటి ఏడాది ప్రారంభం జనవరిలో రెండవది జూలై నెలలో ఉంటుంది. గత ప్రభుత్వం మూడు డీఏలను పెండింగ్‌లో పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ తక్షణ మే మూడు డీఏలు చెల్లిస్తామని అలాగే ఫస్ట్ తారీఖున వేతనాలు అందజేస్తామని, పీఆర్సీ ఇస్తామని, సీపీఎస్ విధానం రద్దు చేస్తామని, 317 జీవోను సమీక్షించి బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. కానీ నూతన ప్రభుత్వం వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క జీతాల సమస్య తప్ప మిగతా హామీలు నెరవేర్చలేకపోయింది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతభత్యాలలో గుణాత్మక మార్పు లేకపోవడమే కాకుండా ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ప్రకటించాల్సిన కరువు భత్యంను గత రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయుల జీవన వ్యయం నిరంతరాయంగా పెరుగుతున్నది. 2022 జనవరి కరువు భత్యంను గత ప్రభుత్వం 2023 జూన్ నెలలో ప్రకటించింది. 2022 జూలై డీఏ 2023 జనవరి, జూలై డీఏలు అలాగే 2024 జనవరి, జూలై మొదలైన 5 డీఏలకు సంబంధించిన 18.20 శాతం కరువు భత్యంను ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం డీఏను, కేంద్ర ప్రభుత్వం లేటెస్ట్ కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ ఆధారంగా నిర్ణయిస్తుంటుంది. గత మూడేళ్లు గా నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. పండగల సందర్భంగా రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా పెరగడంతో చిన్న స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయు లు నానాయాతన పడుతున్నారు. మంచి నూనె ధరలు లీటర్‌పై రూ. 20-45 వరకు పెరిగాయి. అల్లం కిలో రు.100 నుంచి రు.150, వెల్లుల్లి రూ.300 నుంచి రూ.360, ఎండుమిర్చి రూ. 200 నుంచి రూ. 250, కందిపప్పు కిలో రూ.150 నుంచి రూ.175, పెసరపప్పు రూ. 120 నుండి రూ. 150, మినప్పప్పు రూ.135కు చేరింది. ఉల్లి ధరలు రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి.

# బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి క్వార్టర్ ని ప్రారంభించిన హైకోర్టు జడ్జి






**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో కన్నాల రాష్ట్రీయ రహదారిపై నూతనంగా నిర్మించిన బెల్లంపల్లి సివిల్ జడ్జి గృహాన్ని శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇ.వి వేణుగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా బెల్లంపల్లి సివిల్ జడ్జి జె.ముఖేష్,మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్,అసిస్టెంట్ కలెక్టర్ మోతిలాల్,బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ లతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి, గుస్సాడీ నృత్యాలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన కోర్టు ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జడ్జి నివాస గృహానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ,తహసీల్దార్ జోష్న,ఎంపీడీఓ మహేందర్,బెల్లంపల్లి రూరల్, మందమర్రి, తాండూర్ సిఐలు సయ్యద్ అఫ్జలొద్దీన్, శశిధర్ రెడ్డి, కుమారస్వామి, ఎస్సైలు రమేష్, ప్రవీణ్, ప్రసాద్, ఆంజనేయులు, ప్రసాద్, మంచిర్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు ఎం.రవీందర్ రావ్,కోట మల్లయ్య, బెల్లంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్,ఎం.శ్రీనివాస్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాదులు అంకం శివ కుమార్,చేను రవికుమార్,ఎల్.రాము,సింగతి రాజేష్, సంతోష్, రాజేష్, రాజు, అనిల్, సంతోష్, ఎం.సంగీత,టి. ఉమారాణి లతోపాటు కోర్టు సిబ్బంది, అటవీ,పోలీసు శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం తపిస్తున్న జనం..







**పత్త లేని పంచాయతీ కార్యదర్శి..**

**కోనాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంచినీటి కోసం మహిళల తిప్పలు..**

**కొల్చారం,అక్టోబర్ 26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి తాగునీటి కోసం కోనాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంచినీళ్ల కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ కాలనీ చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత ఇబ్బందులు పడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.గత నాలుగు రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచ్ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.ఎలక్షన్లప్పుడు వచ్చి అమ్మ నాకు ఓటేయండి నేను నీకు అందుబాటులో ఉంటా మీకు ఏమైనా సమస్య ఉంటే మేము అండగా నిలుస్తామని చెప్పి మాయ మాటలతో గద్దెనెక్కి ప్రజలకు ఇబ్బంది వచ్చిన పట్టించుకోని నాయకులు ఎందుకని మహిళలు ప్రశ్నించారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని నీటి సమస్య తీర్చాలని మహిళలు కోరారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ..**

**– మహేష్**

కోనాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ ను " సూర్యరేఖ " చరవాణి ద్వారా వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు..

# కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 35వ వర్ధంతి






**అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తాం..**

**డి.కిషన్ సిపిఎం జిల్లా కమిటి సభ్యులు..**

**తుర్కయంజాల్,అక్టోబర్26(సూర్యరేఖ)** ప్రజా పోరాట యోధులు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులు సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 35వ వర్ధంతిని పురస్కరించుకొని తుర్కయంజాల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాగన్నగూడ పార్టీ కార్యాలయంలో అమరులు పాషా నరహరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కన్వీనర్ డి.కిషన్,పార్టీ సీనియర్ నాయకులు కె.అరుణ్ కుమార్ మాట్లాడుతూ...1989 అక్టోబర్ 26వ తేదీన నేటికీ 35 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు.వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని పనిచేసే వారందరికీ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, ఆనాడు గ్రామ గ్రామాన తిరిగి పేద ప్రజలందరినీ ఏకం చేసి ఎర్రజెండా అండతో అనేక భూపోరాటాలు,కూలి పోరాటాలు నడిపిన చరిత్ర మహబూబ్ పాషా నరహరి ఉందన్నారు.ఈ ప్రాంతంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అగ్రవర్ణాల్లోని పేదలందరినీ చేరదీసి సామాజిక ఉద్యమాలతో పాటు వారు పడుతున్న బాధలన్నింటికి పోరాటాల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఎర్రజెండా నాయకత్వన ప్రజలందరినీ చైతన్యపరిచి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. పాషా నరహరి పోరాటాలను వారి నాయకత్వాన్ని చూసి ఓర్వలేక ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భూస్వాములు పెత్తందారులు మతోన్మాద మూకలు వారిని హతమార్చాలని పన్నాగంతో అర్ధరాత్రి దారి కాచి అతి దారుణంగా హత్య చేశారని అన్నారు.కానీ వారి హత్యలతో ప్రజా ఉద్యమాలు మరింత పదునెక్కాయే తప్ప వెనకకు పోలేదని అన్నారు. ఎర్రజెండా వారసులు కార్మిక,కర్షక రైతు,వ్యవసాయ కూలీ మహిళా విద్యార్థి యువజన పోరాటాలను నేడు పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ,జంగిలి ఆశీర్వాదం, బడుగు శంకరయ్య,పల్లె కృష్ణ,పగిళ్ల మధు, అరెడ్ల మాధవరెడ్డి,మండల విజయ్ కుమార్,తోడే కృష్ణ, కుమార్,కొండి శంకర్,యాదగిరి,నిమ్మ లక్ష్మయ్య, కుమార్, అశోక్,కృష్ణయ్య,చిన్న రాజు,బాబు, మహమ్మద్ జాఫర్, వస్కుల భాస్కర్,నరేష్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి రూ 5 వేలు ఆర్థిక సాయం అందజేసిన

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్..**



**శివంపేట్,అక్టోబర్ 26(సూర్యరేఖ)** శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం గ్రామస్తులు ద్వారా ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరమర్శించి ఓదార్చారు.అనంతరం వారి కుటుంబానికి రైతు సమావేశం అధ్యక్షులు నాగేశ్వరరావు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్గేష్ చేతుల మీదగా రూ.5 ఆర్థిక సాయం అందజేశారు.కన్నారం పోచమ్మ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పార్వతులు,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు చేయూత..

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా..**



**శివంపేట్,అక్టోబర్26(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని శివంపేట,దొంతి గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు ప్రోత్సహం నిమిత్తం ప్రముఖ సంఘసేవకులు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన స్వంత నిధులనుండి రూ.10 వేలు విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ...నేటి యువత చేడు మార్గంలో పోకుండా చదువుతో పాటు,క్రీడారంగంలో కూడా రాణించాలని వెల్లడించారు.భవిష్యత్తులో వివిధ రంగంలో ప్రతిభ చూపిన యువతకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివంపేట దొంతి గ్రామాలకు చెందిన క్రీడాకారులు తరుణ్ తేజ్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాసగౌడ్, లక్ష్మీ నరసయ్య,ఎల్ఐసి శ్రీను,కొత్త శ్రీను,మేస్త్రి వెంకటేష్ లు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి..



**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. తిప్పనగుల్ల గ్రామానికి చెందిన బొమ్మ శివ మల్లు (45) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండగా శుక్రవారం సాయంత్రం హైదర్ చెరువులో చేపల వేటకు వెళ్తున్నానని వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు కుటుంబ సభ్యులు వెతుకుతుండగా హైదర్ చెరువులో శవంమై తేలాడు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడని మృతిని భార్య బొమ్మ ఐలవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## దాతల సహకారంతో అయ్యప్ప ఆలయం వద్ద నూతన బోర్ ఏర్పాటు..



**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నూతన అయ్యప్ప గుడి నిర్మాణంలో భాగంగా దాతల సహకారంతో బోర్ వేయడం జరిగింది.నవంబర్ 11 నుండి అయ్యప్ప మాల ధారణ ధరించడం జరుగుతుందని, మాలాధారణ ధరించేవారు అయ్యప్ప స్వాములకు తెలియజేయాలన్నారు. బోరు నిర్మాణ పనులకు సహకరించిన దాతలకు అయ్యప్ప సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గంలో అసలు ప్రభుత్వం ఉందా.! లేక ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేశారా.!






**పెద్దనపల్లి హైవే వాగు పైన చేపట్టిన వంతెన నిర్మాణానికి వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి..**

**బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్**

**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** పెద్దనపల్లి హైవే రోడ్డుకు ఆనుకొని ప్రవహిస్తున్న వాగు పైన చేపట్టిన వంతెన నిర్మాణానికి వ్యతిరేకిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్డిఓ,ఇరిగేషన్ కార్యాలయాల ఆవరణలో ధర్నా చేపట్టారు.ఈ మేరకు ఆర్డిఓ, ఇరిగేషన్ డిఈ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి నియోజకవర్గంలో అసలు ప్రభుత్వం ఉందా.! లేక ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేశారా.! అని ఆరోపించారు.సామాన్య మానవుడు ఇల్లు కట్టుకుందామని భూమి పూజ చేసి ముగ్గు పోస్తేనే రెవెన్యూ, మున్సిపాలిటీ, సింగరేణి అధికారులు నానా బీభత్సం చేస్తారే..మరి అలాంటిది పెద్దనపల్లి శివారు హైవే రోడ్డుకు ఆనుకొని ప్రకృతి సిద్ధంగా ప్రవహించే ఒక వాగు పైన వంతెన నిర్మాణం మామూలు విషయం కాదని, కట్టడం కూడా పూర్తయిందని మీకు కనిపియ్యడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కాసిపేట మండలం పెద్దనపల్లి శివారు పరిధిలో ఇటీవల ఒక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద కార్యక్రమం చేపట్టారని,ఈ కార్యక్రమానికి వెళ్లే మార్గంలో ప్రకృతి సిద్ధంగా ప్రవహిస్తున్న వాగు ఉండటంతో సదరు కార్యక్రమ నిర్వాహకులు అధికారుల అనుమతి లేకుండా డబ్ల్యూ ఏ ఎల్ టి ఏ చట్టం ఉల్లంఘించి కాంక్రీట్ సహాయంతో పర్మినెంట్ వంతెన నిర్మించారని తెలిపారు.ఇట్టి విషయమై గతంలో అధికారులకు పలు ఫిర్యాదులు అందగా మంచిర్యాల ఇరిగేషన్ డిఈ అక్రమంగా నిర్మించిన వంతెనను కూల్చివేయాలని సంబంధిత ఏఈ ఇరిగేషన్ కి ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు అక్రమంగా నిర్మించిన వంతెనను కూల్చివేయడం జరగలేదని బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ మండిపడ్డారు. అదేవిధంగా ఆర్డీఓ,ఇరిగేషన్ అధికారులు ఈ విషయంలో చొరవ తీసుకొని డబ్ల్యూ ఏఎల్ టి ఏ చట్టం ప్రకారం అక్రమంగా నిర్మించిన వంతెనను తొలగించి,నిర్మాణం చేపట్టిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపించాలి ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు,సంబంధిత మంత్రుల ఇంటిముందు ధర్నాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు రామ్ చందర్,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కనకం శ్రీనివాస్,జీదుల రాములు,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్ రెడ్డి,బాలరాజు, విష్ణువర్ధన్,ధగడ్ సాయి,బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మారుతీ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో దీపావళి బంపర్ ఆఫర్..




**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీ మారుతి కమ్యూనికేషన్ వారి ఆధ్వర్యంలో మండల ప్రజలకు దీపావళి బంపర్ ఆఫర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మారుతి కమ్యూనికేషన్ వారి ఆధ్వర్యంలో దీపావళి బంపర్ ఆఫర్ లో భాగంగా పాత టీవీ,తీసుకొని కొత్త ఎల్ఈడి టీవీతో పాటు స్టెబిలైజర్ అందజేస్తున్నామన్నారు.అలాగే పాత రైస్ కుక్కర్,తీసుకొని కొత్త రైస్ కుక్కర్ ను అందజేస్తున్నామని.ఈ సువర్ణ అవకాశాన్ని నిజాంపేట గ్రామ మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి కమ్యూనికేషన్ షాప్ యజమానులు శ్రీనివాస్, సతీష్,పవన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు..




**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు శనివారం ఎంపీ రఘునందన్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే బిజెపి పార్టీలో చేరమన్నారు.రానున్న రోజుల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ మాజీ జెడ్పిటిసిపంజా విజయ్ కుమార్,బీజేపీ మండలఅధ్యక్షుడు చంద్రశేఖర్,చల్మేటి నరేందర్, సిద్ధరాంరెడ్డి,జాల పోచయ్య,అమర్,ఎల్లం, గెరిగంటి బాబు,తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం ఢీకొని ఒకరి మృతి,మరొకరికి తీవ్ర గాయాలు.



**రాజేంద్రనగర్,అక్టోబర్ 26** ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై సైకిల్ మీద వెళుతుండగా డీసియం రూపంలో మృత్యు వు ఒకరిని కబలించింది. మరో వ్యక్తి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ సత్యకుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మశాలి పురం ప్రాంతానికి చెందిన బిజ్జారం అనంతయ్యగౌడ్ (52) సువర్ణ దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు 15 సంవత్సరాల నుండి కాటేదాన్ పారిశ్రామిక వాడలో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. లక్మీగూడ ప్రాంతానికి చెందిన కోవాకుల అంజయ్య (52) చంద్రకళ దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు వృత్తి కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇద్దరు కలిసి సైకిల్ తీసుకొని కాటేదాన్ ఆటో స్టాండ్ రోడ్డు ప్రక్కన కలిసి వెళ్తున్నారు.ఎస్ పి పోలీప్యాక్,బ్లైండ్ కలర్స్కు చెందిన హర్యానాకు చెందిన హెచ్ఎర్ 55ఎస్ 9780 డీసియం లోడుతో వెనుక నుండి ఇద్దరిని ఢీకొట్టడంతో రక్తంమడుగులో తీవ్రగాయాల పాలయ్యారు.స్థానికులు వెంటనే డీసియం డ్రైవర్ ను పట్టుకొని చితకబాదడంతో పారిపోయాడు.ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు ఇద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ అనంతయ్య గౌడ్ మృతి చెందాడు. తీవ్రగాయాలకు గురైన అంజయ్య పరిస్థితి విషమంగా ఉంది. డీసియం డ్రైవర్ పై మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు..





**అచ్చంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** అచ్చంపేట మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారులో ఎత్తైన కొండ ప్రదేశం శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆలయములో ఆరు నెలల 23 రోజులకు ఆదాయం రూ.9 లక్షల 90 వేల 285 రూపాయల ఆదాయం లభించింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి చైర్మన్ బీరం మాధవ రెడ్డి,శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఈవో శ్రీనివాసరావు,పాలకమండలి చైర్మన్ల, కమిటీ సభ్యులు గండికోట దశరథం, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,పర్యవేక్షకులు నాగర్ కర్నూలు జిల్లా వెంకటేశ్వరమ్మ,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన ఎంపీ,ఎమ్మెల్యే




**తుర్కయంజాల్,అక్టోబర్26(సూర్యరేఖ)** విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ లను శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాగ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.

## ఆయిల్ పామ్ సాగు విస్తరణపై రైతులకు అవగాహన పెంచాలి..

**జిల్లా కలెక్టర్ ఎం.మాను చౌదరి**

**సిద్ధిపేట,అక్టోబర్ 26(సూర్యరేఖ)** సిద్ధిపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై శనివారం ఐడిఓసి లోని సమావేశం నిర్వహించి వ్యవసాయ ఉద్యాన ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారుల శిక్షణ,సాగుపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని పంట సాగుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సబ్సిడీ,డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని,అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు.ఇకపై ప్రతి నెల మండలంలోని వ్యవసాయ,ఉద్యాన,ఆయిల్ ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ ను రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లడం,ఆయిల్ పామ్ సాగుకు వారిని ప్రోత్సహించడం రైతువేదికలలో అవగాహన సదస్సులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు.సాగులో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వారిద్వారా తెలుసుకోని ఎప్పటికప్పుడు వాటిని మీ రికార్డులలో నమోదు చేసుకొని పై అధికారులకు పంపించాలని ఆదేశించారు.జిల్లాలో వ్యవసాయ ఉద్యానా ఆయిల్ ఫెడ్ శాఖల మండల అధికారులు సమన్వయంతో మండలాల్లో పర్యటించాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని,వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయడమే కాకుండా బయట జిల్లాల నుండి ఆయిల్ పామ్ సాగు గురించి తెలుసుకోవడానికి రైతులు మన జిల్లాకు వచ్చేలా సాగు అభివృద్ధిని ఆచరణలో సాధించి చూపించాలని ఆకాక్షించారు. ఎవరైన విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిచినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు ఆయిల్ పామ్ తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని,వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చివరగా ప్రతి మండలం వారిగా టార్గెట్,అచ్చివ్ మెంట్ సాదించాల్సిన ప్రగతికి కావాల్సిన సమయం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక,ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ,వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ,ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**



**సిద్ధిపేట,అక్టోబర్ 26(సూర్యరేఖ)** సిద్ధిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండల పరిధిలోని మేదీనిపూర్,మాత్ పల్లి,బొబ్బయిపల్లి, తిప్పారం,గ్రామలలో ఐకేపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి శనివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ.. రైతులందరూ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి అధికారులకు సహకరించాలని సూచించారు.ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320,కామన్ గ్రేడ్ కి రూ.2300 ధరను ఇవ్వడం జరుగుతుందన్నారు.

**సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు..**

మండలంలోని కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్ గ్రామలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కేంద్రాలలో ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం నుండి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు రైతులు రైతు బ్యాంకు ఖాతా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు, సాగు ధ్రువీకరణ పత్రం,ఏ.ఈ.ఓతో ధ్రువీకరణ పత్రాలను కొనుగోలు,కేంద్ర నిర్వాహకులకు ఇవ్వాలని సూచించారు.

# రైతులకు అండగా ఉంటా భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామయంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలు అంచలంచెలుగా నెరవేర్చడం నెరవేరుస్తున్నానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. రామాయంపేట మండలంలోని రామయంపేట,లక్ష్మాపూర్, కాట్రియాల,తొనిగండ్ల,గ్రామాలలో రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదే చంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ...రైతులకు అండగా ఉంటామని, రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ దేనని తెలిపారు. మెదక్ నియోజకవర్గంన్ని అన్ని రంగాల్లో రాజీ లేకుండా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందని,సన్న రకం ధాన్యానికి క్వింటాలకు రూ.2320,సాధారణ రకం రూ.2300,సన్న రకం ధాన్యానికి రూ.2320 తో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగు తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనే ఉద్దేశంతో



ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భాదే చంద్రం,తహసిల్దార్ రజనీకుమారి,సీఈఓ నరసింహులు మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి,సుప్రభాత్ రావ్,భైరం కుమార్, డాకిస్వామి,విప్లవ కుమార్,శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ స్పోర్ట్స్ షాప్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్..



**రామయంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజేంద్ర నగర్ సాయి కృప కాలేజ్ నందు ఎస్ఎస్ స్పోర్ట్స్ షాప్ ని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి,బీఅర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు చింతల యాదగిరి,సరాపు శ్యామ్,మల్యాల కిషన్,బొర్ర అనిల్ కుమార్,శ్రీకాంత్ సాగర్,సాయి కృప జూనియర్ కళాశాల లెక్చరర్ ఊర స్వామి,షాప్ యజమాని శ్రీకాంత్,షాప్ యజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టి పాఠశాలలో బియ్యం దొంగలించిన దుండగులు..



**చేగుంట,అక్టోబర్26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో పాఠశాల తాళాలు పగలగొట్టి అందులో నుండి క్వింటాల్ బియ్యాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు పాఠశాల తాళం పగులగొట్టి తలుపులు తీసి అందులో ఉన్న క్వింటాల్ బియ్యాన్ని తీసుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారు.సుమారు రూ.6 వేల విలువ చేసే 50 కేజీల రెండు బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఐడిబిఐకి రూ.1,836 కోట్ల లాభాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఐడిబిఐ బ్యాంక్ నికర లాభాలు 39 శాతం పెరిగి రూ.1,836 కోట్లకు చేరాయి. వడ్డీ ఆదాయంలో మెరుగుదల ఆర్థిక ఫలితాలకు ప్రధాన మద్దతును అందించాయి. ఎల్ఐసి ఆధ్వర్యంలోని ఈ బ్యాంక్ గతేడాది రూ.1,323 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.6,924 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన క్యూ2లో రూ.8,754 కోట్లకు పెరిగింది. ఐడిబిఐ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3,875 కోట్లకు పెరిగింది.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..

**రామాయంపేట,అక్టోబర్ 26 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే రోహిత్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల కోసం రజాకార్లను ఎదురోడి పోరాడిన వీర వనిత ఆమె అన్నారు.భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల కోసం ఆమె అండగా ఉండి అహర్నిశలు పోరాడిన మహా యోధురాలని ఆయన అభివర్ణించారు.ఆమె ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం,గ్రామ రజక సంఘం అధ్యక్షులు సిద్దయ్య,జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి,జిల్లా కార్యదర్శి చిన్న నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు సిద్దరాములు,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాం,బీసీ సంఘం మండల అధ్యక్షులు ఉడుత రాజేశం,



బీసీ సంఘం జిల్లా క్రమశిక్షణ అధ్యక్షులు పోచమ్మల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు,టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

**రామాయంపేట,అక్టోబర్ 26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ జిల్లా కమిటీ నాయకుడు లింగోల్ల సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా బీఅర్ఎస్ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించి అర్థ క్వింటాలు బియ్యం, రూ.3 వెలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు



మల్యాల కిషన్,బొర్ర అనిల్ కుమార్,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడు మండల కేంద్రంలో మైబు సుభాని ఫిర్లకు గంధం సమర్పించిన మైనారిటీ పెద్దలు

**అందోల్,అక్టోబర్26 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల కేంద్రంలోని మజీద్ నుండి మైబు సుభాని దర్గా వరకు మైనార్టీ యువ నాయకుడు సదర్ మక్సూద్ మియా ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా ఆటపాటలతో ఒంటెపై గంధాన్ని మైబు సుభాని దర్గా వద్దకు తీసుకువచ్చి గంధాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆ తర్వాత అన్నదానం నిర్వహించారు.ఈ అన్నదానం కార్యక్రమానికి వివిధ గ్రామాల భక్తులు వేలసంఖ్యలో పాల్గొని మైబుసుభాని ఆశీస్సులు పొందారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, యువకులు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా మైనార్టీ యువ నాయకుడు మక్సూద్ మియా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, పాడి పంటలు బాగా పండి పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆ మైబుసుభాని దేవుడు చల్లగా చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి



ఒక్కరికి పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నాయబ్ సదర్, పసియొద్దీన్,కమిటీ సభ్యులు, ఆరిఫ్, జావీద్, గరీబ్, అజిమోద్దీన్,షాకీర్, రాయి కోడ్ మాజీ సర్పంచ్ కేదారినాథ్, నాగ్వర్ జహీర్ పటేల్,వరం మాజీ అధ్యక్షులు తుకరం,రాజు, సలీం,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు..


**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**




**కామారెడ్డి,అక్టోబర్26(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి రూ.15 కోట్ల పనులకి ప్రతిపాదనలు పంపగా రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు పంచాయత్ రాజ్ శాఖ ఉత్తర్వులు జారి అయ్యాయి.మిగితా రూ.20 కోట్ల పనులు కూడా త్వరలోనే మంజూరు చేస్తామని మాట ఇచ్చిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కొండకల్ ఒగ్గు విఠలయ్య ఆచూకీ తెలిపిన వారికి పారితోషికం..

**శంకర్ పల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** వృద్ధుడు అదృశ్యమైన ఘటన మోకీల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం కొండకల్ గ్రామానికి చెందిన ఒగ్గు విఠలయ్య (70) ఈ నెల 22 వ తేదీ రాత్రి 2 గంటల సమయంలో ఇంట్లో వారికి చెప్పకుండా వెళ్లిపోయాడని తెలిపారు. చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించక పోవడంతో కుమారుడు ఒగ్గు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.ఈ నెల 22 వ తేదీన వెళ్లిపోయిన వృద్ధుడు శనివారం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కలిసి బస్సులకి వివిధ రకాలుగా పోస్టర్ లు తయారు చేసి వెతుకుతున్నారు.ఆచూకీ తెలిపిన వారికి రూ 10 వేల పారితోషికం ఇస్తామని తెలిపారు.




## కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని కలిసి వినత పత్రం అందజేత..

**టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షు కొంతం యాదిరెడ్డి**



**తుర్కయంజాల్,అక్టోబర్26(సూర్యరేఖ)**టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు తోడ్పాటును అందించాలని ఉద్యమకారుల కోరారు. ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి నిరుపేద కళాకారులు, అమర వీరుల కుటుంబాలు,ఉద్యమకారులకు 250 గజాల ఇంటి ప్లాట్స్ తో కూడిన గృహాలను నిర్మించి వారి పేదరికలను గుర్తించాలని కిషన్ రెడ్డి తీసుకెళ్లారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నిధుల ద్వారా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్,నాయకులు తూళ్ల నర్సింహగౌడ్,బిజెపి కడారి అనిల్,ఉద్యమకారులు బాబులాల్,నర్సింగ్ రావు, పందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాదు వేషాధరంలో ఉన్న నలుగురు దొంగ స్వాములను అరెస్టు..




**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 26(సూర్యరేఖ)** బంగారు ఆభరణాలను దొంగిలింతకు పాల్పడిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.సిఐ శంకర్ కుమార్ శనివారం తెలిపిన వివరాల మేరకు ఈనెల 23న తక్కల్లపల్లి గేటు వద్ద అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దెంది మాధవరెడ్డి దారిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు.ఇంతలోనే సాధువుల వేషధారణలో ఉన్న నలుగురు వ్యక్తులు తెలుపు రంగు కారులో వచ్చి ఇక్కడ సేద తీయడానికి అనుకూలమైన ప్రదేశం ఏదైనా ఉందా అంటూ మాటలతో మధ్య పెట్టారు.అనంతరం తమ వద్దనున్న రుద్రాక్ష విభూది ఇచ్చి అతని వద్దనున్న అర్థతులం బంగారు ఉంగరాన్ని ఇస్తే పూజలు చేసి ఇస్తామని నమ్మబలికారు.దీంతో వారి మాయమాటలు నమ్మి ఆయన తన వద్దనున్న ఉంగరాన్ని ఇవ్వగానే వెంటనే నలుగురు దొంగలు అక్కడినుంచి పారిపోయారు.కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈనెల 25న మాల్ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ఉంగరాన్ని దొంగలించిన నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని పేర్కొన్నారు. ఎ -1గా కవార్నాద్.(40), ఎ -2 గా సావ్ నాద్ (32),ఎ -3 గా పర్దేశి నాద్ (25), ఎ -4గా ప్రేమ్ నాథ్ (22) నిందితులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.కాగా వీరంతా గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారని పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిని జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఎంతో అవసరం..





**క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు..**
**ప్రతిభ చూపే క్రీడాకారులకు ప్రోత్సాహం..**
**వాలీబాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి**
**తాహసిల్దార్ సత్యనారాయణ**

**చేగుంట,అక్టోబర్ 26(సూర్యరేఖ)** క్రీడల్లో ఆసక్తి ఉన్న యువతీ యువకులకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని వాలీబాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి అన్నారు.మండల కేంద్రమైన చేగుంటలోని తాహసిల్దార్ కార్యాలయ సముదాయంలోని ప్లే గ్రౌండ్లో శనివారం అయిత పరంజ్యోతి ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సిసిఎల్ క్రికెట్ క్రీడాకారులను వాలీబాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పరిచయం చేసుకొని త్రాస్ ఎగిరేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చేగుంట తాహసిల్దార్ నారాయణతో కలిసి ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడాకారులు ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్?లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు విద్య,ఉపాధి నందు క్రీడా కోటా ద్వారా మెరుగైన అవకాశాలు ఉంటాయని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు జిల్లా,జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ప్రతిభ చూపే వారికి ప్రోత్సాహం ఉంటుందని వారు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులకు ప్రోత్సాహం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.రెండు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి జిల్లా క్రికెట్ క్రీడాకారులలో 10 టీంలు పాల్గొన్నారు.ఒక్కో టీం మూడు సెషన్లలో పాల్గొని విజయం సాధించిన వారికి మొదటి బహుమతి రూ.30 వేలు.రెండవ బహుమతి రూ.20 వేలు,కన్సిలేషన్ బహుమతి రూ.5 వేల నగదు పరంజ్యోతి అందజేయనున్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ నారాయణ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించినట్లు అయితే జిల్లా, రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి వెళ్లే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, జాతీయ యోగ కోచ్ కరణం గణేష్ స్థానిక నాయకులు అయిత రఘురాములు, చిలకమర్రి గోవింద్ కృష్ణ,వడ్ల నవీన్, జూకంటి రాజ గౌడ్,సంద్రుగు స్వామి, కుమార్, చంద్రారెడ్డి,వడ్డేపల్లి నర్సింలు,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్

**ఆరోగ్య పరిరక్షణ గురించి వీక్లీ పెరేడ్**
**విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం.**
**ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్**



**సిద్దిపేట :** సిద్దిపేట పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సర్వేసుకు సంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, విష్ణుప్రసాద్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్ మరియు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణకు ప్రెస్ క్లబ్ సభ్యుల వినతి

**నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి**



**హుజురాబాద్:** హుజురాబాద్ జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్ఎండి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇదే విషయమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో-కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ.. నివేశన స్థలాలకు సంబంధించి కోర్టు కేసు సమస్యను పరిష్కరించాలని, అలాగే ఈఎన్ సి సర్టిఫికెట్ ఇప్పించాలని కవ్వంపెల్లికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాలకు సంబంధించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల నివేశన స్థలాల విషయంలో సానుకూలంగా ఉందని తప్పకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నట్లు చెప్పారు.

# పోచారం శ్రీనివాసరెడ్డి ముఠానే గంగారెడ్డిని హత్య చేయించింది

**జీవన్‌రెడ్డి సంచలన ఆరోపణలు**



**హైదరాబాద్ :** పార్టీలో జరుగుతున్న పరిమాణాలను జీర్ణించుకోలేకపోతున్నానన్న జీవన్‌రెడ్డి పార్టీలో చేరినవారు కార్యకర్తలపై పెత్తనం చేస్తున్నారని ఆవేదన ఫిరాయింపులకు వ్యతిరేకంగా పోరాడింది ఒక్క రాజీవ్‌గాంధీ యేనన్న సీనియర్ నేత హైకమాండ్‌కు లేఖ రాస్తున్నట్టు చెప్పిన జీవన్‌రెడ్డి తన అనుచరుడు గంగారెడ్డి, హత్యతో సొంతపార్టీపై తీవ్ర విమర్శలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులే ఇందుకు కారణమని, పోచారం శ్రీనివాసరెడ్డి ముఠానే ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆరోపించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ నాయకుల అరాచకాలపై పోరాడానని, ఇప్పుడు అదే నాయకులు పార్టీలో చేరి కాంగ్రెస్ కార్యకర్తలపై పెత్తనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన పార్టీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడకుండా నైతిక విలువలను కాపాడాలని కోరారు. ఎవరైనా ఫిరాయింపులకు పాల్పడితే తక్షణమే వారిపై అనర్హత వేటు వేయాలని రాహుల్‌గాంధీ చెప్పారని గుర్తుచేశారు. లొసుగులు వాడుకొని పార్టీలన్నీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫిరాయింపులకు వ్యతిరేకంగా పోరాడింది రాజీవ్‌గాంధీ ఒక్కరేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని, సుస్థిరంగా ఉందని చెప్పారు. అయితే, ఫిరాయింపుల వల్ల పార్టీ ఇబ్బంది పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక హైకమాండ్‌కు లేఖ రాస్తున్నట్టు జీవన్‌రెడ్డి తెలిపారు.

## అదిభట్ల పోలీసు స్టేషన్‌ను సందర్శించిన రాచకొండ సీపీ

**రంగారెడ్డి :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఈ రోజు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు.

## అందోళన వద్దు..ఫీజు రీయంబర్స్ మెంట్ వస్తుంది

**కరీంనగర్ :** విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించే పనిలో ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల అద్దె బకాయిలు చెల్లించాణని తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ షూస్ పంపిణీ చేశారు. జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు ఇఙబతీ కింద షూస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 25 వేల పాఠశాలలో 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. మోడల్ స్కూల్ లో పదేళ్ళ తరువాత ట్రాన్సఫర్ జరిగిందని, 19 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35 వేల మందికి బదిలీలు చేశామని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది కోసం నిధులు కేటాయిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. డ్రింకింగ్ వాటర్ అందిస్తున్నామన్నారు. ఉన్నత శిఖరాలకు అదిరోధించాలంటే విద్యార్థులు శ్రమ పడాలి.. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. షూ పంపిణీ చేయగానే మధ్యాహ్న భోజనం పెట్టగానే మీ లైఫ్ స్టైల్ మారదని, మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కష్టపడాలని సూచించారు.

## జీవన్ రెడ్డికి సంఘీభావం వ్యక్తి చేసిన మధు యాష్కి

**కరీంనగర్ :** కాంగ్రెస్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన ఆందోళనకు మద్దతు పెరుగుతోంది. కాంగ్రెస్ నేతలుపార్టీ ఫిరాయింపులపై అసంతృప్తితోపాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపి మధు యాష్కి శనివారం నాడు జగిత్యాలలో జీవన్ రెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు. నాలుగు రోజుల క్రితం హత్య గురైన గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. మధు యాష్కి మాట్లాడుతూ పోలీసుల నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్యకు గురయ్యాడు. పదే పదే పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పోలీసులు ఇంకా బిఆర్ఎస్ రాజ్యం అనుకుంటున్నారా? అని ఆవేదన వ్యక్తం చేసారు. పోలీసులు అధికారులు ఇంకా బిఆర్ఎస్ అధికారులు ఉన్నట్లు భావిస్తున్నారు. గంగారెడ్డి లాంటి కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు ప్రేమతో చేరలేదు. అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికి రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ లో చేరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ నేత కేటీఆర్ పదేపదే అనడంతో కొందరు కాంగ్రెస్ లో చేరారు. పాత కాంగ్రెస్ నాయకులను నిర్వీర్యం చేసేలా, అవమానపరిచేలా చేరికలు జరగడం మంచిది కాదు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాం. కాంగ్రెస్ నాయకులకు అవమానాలకు గురికాకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని అధినాయకత్వానికి చెప్పాం.
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు చెప్పినట్టు పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని లేదు. అనివార్య కారణాలతోనే కొంతమంది ఎమ్మెల్యేలు చేర్చుకున్నామని పార్టీ పెద్దలు చెబుతున్నారు. అధినాయకత్వం తీవ్రంగా పరిగణిస్తుంది..త్వరలోనే పొలిటికల్ అఫైర్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ ఫిరాయింపుల పై మాట్లాడుతున్న కేటీఆర్ కు ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు చట్టం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆందోళనకు దిగిన పోలీసులు.

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్లలో పోలీసులు అందోళనకు దిగారను. 17వ బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ ముందు ధర్నా చేసారు. వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదనతో ఆందోళన కు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. తెలంగాణలో ఒకే పోలీసు విధానం ఉండాలని డిమాండ్ చేసారు. డ్యూటీ పేరుతో కుటుంబాలకు దూరం చేస్తున్నారని అవేదన చెందారు. తమిళనాడు, కర్ణాటక మాదిరిగా పోలీస్ విధానాన్ని అమలు పరుచాలని డిమాండ్ చేసారు. బెటాలియన్ లో కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చెయిస్తున్నారని ఆందోళన కు దిగారు. సంబంధం లేని పోలీసు డ్యూటీలు వేసి వాగులో ఇసుక, మిషన్ భగీరథ పైపులు దొంగతనంగా తేవాలని కమాండెంట్ హుకుం వేసాడని పైపులు తెచ్చామని అన్నారు. మా పై ఆంధ్ర అధికారుల పెత్తనం చేస్తున్నారని ధ్వజం ఎత్తారు. అధికారుల ఇళ్లలో పాచి పనులు, బొల్లు తోమడం, ఇళ్లు ఊడవడం, పిల్లలను స్కూల్ కి పంపడం, మందు తాగి పబ్బులో పడిపోతే తీసుకురావడంలో లాంటి వెట్టి చాకిరీ చెలిస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నా చేస్తున్న కానిస్టేబుల్ వద్దకు చేరుకొని ఎస్పీ అఖిల్ మహాజన్ సముదాయించారు. ఎస్పీ కాళ్లపై పడి తమ బాధను తీర్చాలని కానిస్టేబుళ్ళు వేడుకున్నారు.

## సాగర్ రోడ్డుపై పోలీసు కుటుంబాల ధర్నా

**రంగారెడ్డి :** బేటాలియన్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి తో పోలీస్ కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నాగార్జునసాగర్ హైవేపై బేటాలియన్ పోలీసు కుటుంబాలకు, పోలీసులకు స్థానిక మధ్య తోపులాట జరిగింది. మహేశ్వరం డీసీపీ ఆగ్రహం వ్యక్తం చేయడం తో ఒక్క సరిగా ధర్నా ఉధృతంగా మారింది. దాంతో సాగర్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పాడింది. మహారాష్ట్ర, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి. ??ఏక్ పోలీస్ విధానం అమలయ్యే వరకు ఫ్యామిలీ వెల్ఫేర్ సోషల్ పాటు కల్పించాలి. ??బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను ప్రస్తుత కాలానికి మార్చాలి. ??ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి, ఫ్యామిలీ కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ??బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరీ నశించాలి. హోమ్ శాఖ మీ చేతుల్లోనే ఉంది.. తమ బ్రతుకులు కూడా సీఎం చేతుల్లోనే ఉన్నాయ్ అంటూ నినాదాలు చేస్తూ ఫ్లికార్డ్స్ తో ప్రదర్శన చేసారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టిని కలిసిన కెసి వేణుగోపాల్

**హైదరాబాద్ :** ఏఐసిసి జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్‌ను ఆయన నివాసంలో ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెం బ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాం గ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హా మీ మేరకు, కులగణనను తెలంగాణ నుం చే ప్రారంభిస్తామన్న హామీని అమల్లోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కెసి వేణుగోపాల్‌కు వివరించారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా స్వామికి పదోన్నతి



**పెద్దపల్లి :** జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఈదునూరి స్వామి ఏఎస్ ఐగా పదోన్నతి పొందారు. మండలంలోని తురుకలమద్దికుంట గ్రామానికి చెందిన స్వామి తన విద్యాభ్యాసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇండియాన్ మిషన్ హైస్కూల్ లో సాగింది. కాగా జగిత్యాలలో కానిస్టేబుల్ గా మొదటి పోస్టింగ్ అందుకున్న ఆయన తదుపరి గోదావరి ఖని, పెద్దపల్లి డివిజన్ లో విధులు నిర్వహించారు. ఇందులో భాగంగానే 2014 లోకమన్ పూర్ పోలీస్ స్టేషన్ పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయనను గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా సుమారు 5 ఏళ్ళు అక్కడ విధులు నిర్వర్తించారు.అటుతర్వాత పెద్దపల్లి ట్రాఫిక్ కు బదిలీపై వచ్చారు. ఇక్కడ నాలుగున్నరేళ్లు పనిచేసిన స్వామికి ఏఎస్ ఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అభినందనలు తెలిపి,ప్రమోషన్ పత్రాలు అందజేశారు. అందరితో కలివిడిగా ఉంటూ విధులు నిర్వహించే స్వామికి ప్రమోషన్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు, అభిమానులు
అభినందనలు తెలిపి వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,